# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 27 అక్టోబర్ 2022


## ఆర్టీసీ చెకింగ్ వాహనం- ద్విచక్ర వాహనం ఢీ

### ఇద్దరికి తీవ్రగాయాలు



**పీలేరు, అక్టోబరు 26 ప్రభాతావార్త:**

ఆర్టీసీ చెకింగ్ వాహనం ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్రగాయాలు అయన సంఘ టన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు పీలేరు పట్టణం రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన మధుసూదన్(16), ప్రకా శం రోడ్డుకు చెందిన భాను ప్రకాష్(16) ఇరువురు స్నేహితులు ద్విచక్ర వాహనంలో మదనపల్లె మార్గంలో డిగ్రీకళాశాల వైపు వెళుతుండగా కలికిరి నుంచి పీలేరుకు వస్తున్న ఆర్టీసీ చెకింగ్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిని స్థానికుల సహాయంతో ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయాకు తరలించారు. ఈమేరకు ఎస్సై నరసింహుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అభివద్ధి పనులకు నిధులు మంజూరు



**పీలేరు, అక్టోబరు 26 ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గ పరిధిలో 6 మండలాలైన పీలేరు, కలకడ, కేవి.పల్లె, గుర్రం కొండ, వాల్మీకిపురం, మండల పరిధిలో రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన గడప గడప కార్యక్రమంతో పాటు నాడు-నేడు కార్యక్రమా లలో భాగంగాప్రజల నుంచి సమస్య లపై వినతులను స్వీకరించడమే కాకుండా తక్షణం పరిష్కారం చేయించడం, అధికారులతో త్వరిత గతిన పనులు చేయం చడం పరిపాటిగా మారింది. గడప గడప కార్యక్రమంలో ఇప్పటికే నియోకవర్గం లోని అన్ని మండలాల పరిధిలో మేజర్ పంచాయతీలతో పాటు చిన్న గ్రామా లలో సైతం అలుపెరగని పోరాట యోధుడుగా అన్ని శాఖల అధికారులను సమ న్వయ పరుచకుని ఉదయం 6 గంటలకే గ్రామాలలో పర్యటించి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వడీలు ప్రభుత్వ వైద్యశాలలో పర్యటించి వాటి సమస్యలపై కూడా దష్టి పెట్టడమే కాకుండా నిధులు మంజూరు చేసిన ఘనత కూడా ఎమ్మెల్యేకు

# నందలూరులో 10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

### ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోనే ఆక్రమణ - చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

### రాజంపేటలో కలెక్టర్‌కు ఫిర్యాదు - భూ ఆక్రమణపై పోలీసు కేసు నమోదు చేయాలని ఆర్‌డిఒకు ఆదేశం

కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పట్ట పగలు దోచేస్తున్నారు. వారి సొంత ఆస్తి అన్నట్లు ఆక్రమిస్తున్నారు. అధికారంలో ఉంటే ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని ధీమాతో ఉన్నారు. అందుకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. అధికారుల సహకారమే లేకుంటే పట్టపగలు ఎంపిడిఒ కార్యాలయం పక్కనే మండల కేంద్రంలోనే రెవెన్యూ కార్యాలయం ఉండగానే 10 కోట్ల విలువైన భూమి కబ్జా జరుగుతుందా?



నందలూరు ఎంపిడిఒ కార్యాలయ సమీపంలో ప్రభుత్వ భూమిని చదును చేసిన అక్రమార్కులు, కన్యకచెరువు అలుగు కాలువను పూడ్చిన దృశ్యం చూపుతున్న స్థానికులు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నందలూరుకు కూతవేటు దూరంలో జాతీయ రహదారికి అతి సమీపంలోనే ఎంపిడిఒ కార్యాలయం ఉంది. పక్కనే గురుకుల పాఠశాల ఉంది. ఆపక్కనే నందలూరు ఎస్‌టి కాలని ఉంది. ఇక్కడే ప్రభుత్వ భూమి ఉంది. సర్వేనంబరు 1160-1ఎలో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి పక్కనే నందలూరు కన్యకచెరువు అలుగువంక ప్రవహిస్తోంది. చెరువు నిండినప్పుడు ఈ వంక మీదుగానే నీరు ఈ భూమి మీదుగా లోతట్టు ప్రాంతానికి వెళుతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కనే ఈ ప్రభుత్వ భూమి ఉండడంతో నందలూరు మండల ముఖ్యనేత కన్ను పడింది. ఇక్కడ సెంటు లక్షల విలువ పలుకుతోంది. ఈ భూమిని దర్జాగా చదును చేశారు. ప్లాట్లు వేసి అమ్మకాలు చేపట్టేందుకు స్థానిక నేతలు దగ్గరుండి చదును చేయించారు. దీంతో నందలూరులోని వైకాపా నేతలు భగ్గుమన్నారు. బుధవారం రాయచోటికి వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ రాజంపేట పర్యటనకే వెళ్లారని తెలియడంతో తిరిగి వచ్చారు. మధ్యాహ్నం భోజన విరామం సమయంలో జిల్లా కలెక్టర్‌ను వైకాపా మండల పార్టీ నేత గోపిరెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు కలెక్టర్‌కు ఎంపిడిఒ కార్యాలయం పక్కనే ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇక్కడ ఇవ్వాలని కోరారు. ఎంపిడిఒ కార్యాలయం పక్కనే భూ కబ్జా జరుగుతుంటే స్థానిక రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారని ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించినవారిపై పోలీసు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని అక్కడే ఉన్న ఆర్‌డిఒను ఆదేశించినట్లు వైకాపా నేత గోపిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉండి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. పేదలకు అనువైనచోట స్థలాలు కేటాయిస్తే 4 కాలాల పాటు గుర్తించుకొంటారన్నారు. అలా కాకుండా కబ్జా చేసి కోట్లు సంపాదించుకోవాల నుకో వడం దుర్మార్గమన్నారు.

## ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా అందించేందుకే సచివాలయ వ్యవస్థ

### భూముల మ్యుటేషన్ తిరస్కరిస్తే కఠిన చర్యలు

### తాళ్లపాక సచివాలయ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ గిరీషా



తాళ్లపాక సచివాలయ ఆకస్మిక తనిఖీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గిరీషా, రాజంపేట సాయినగర్ సచివాలయంలో కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డితో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా

**రాజంపేట అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త**

ప్రభుత్వ సేవలను ప్రజలకు వారి గ్రామాల్లోనే సులభ తరంగా సేవలు అందించేందుకే సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని, జవాబుదారితనంలో ఉద్యోగులు పనిచేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా సూచిం చారు. విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆయా సేవలను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూముల మ్యుటేషన్ తిరస్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం తాళ్లపాక సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల మూమెంట్ రిజిస్ట్రర్‌ను తనిఖీ చేశారు. ప్రజల ఫిర్యాదులకు సంబంధించిన రిజిస్ట్రర్‌ను పరిశీలించారు. సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్కా ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లు పునాది స్థాయికి తీసుకురావాలని, బిఎల్ స్టేజిలో ఉన్న ఇళ్లను ఆర్‌సి స్టేజికి తీసుకురావాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు సిమెంటు కొరత లేకుండా ఎప్పటికప్పుడు సిమెంట్ ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించే విషయమై ప్రశ్నించారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించాలని వెల్ఫేర్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. గ్రామ పరిధిలో ప్రభుత్వ సేవల కోసం దరఖాస్తు చేసుకొనేవారికి త్వరగా సేవలందించాలన్నారు. ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ సేవలు, ప్రజా సమస్యలపై కలెక్టర్, రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బాలమునిస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని సాయినగర్ వార్డు 11వ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వార్డు పరిధిలోని సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సిబ్బంది పనితీరును, రికార్డులను పరిశీలించి తెలుసుకొన్నారు. కలెక్టర్‌కు సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి పంటకు దిగుబడి గిట్టుబాటు ధర ఏదీ?



**దువ్వూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామాపురం, గుడిపాడు, దువ్వూరు, చిన్నసింగనపల్లె, గొల్లపల్లె తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన ఉల్లి పంట దిగుబడి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేకపోవడంతో ఉల్లి రైతులు విలవిలలాడిపోతున్నారు. గత 2 సంవత్సరాలుగా ఉల్లి ధర యథా ప్రకారం ఉండడంతో రైతులకు దిగుబడి వచ్చినా ధర లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలో సాగు చేసిన ఉల్లి పంట ఇటీవల వర్షాలతో. ధర లేకపోవడంతో అప్పుల సుడిలో ఉన్నారు. మండల పరిధిలో సుమారు 500 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారు. ప్రస్తుతం క్వింటాళు ధర రూ.500 ఉందని దీంతో ఖర్చులు కూడా రావని రైతులు వాపోతున్నారు. ఎకరా ఉల్లి పంట సాగుకు రూ.50వేలు ఖర్చు చేశామని, ప్రస్తుత దిగుబడిని బట్టి 60 క్వింటాళ్లు అయినా వాటిని కొనే నాథుడు కూడా లేరన్నారు. కొంత మంది వ్యాపారస్థులు వంద కేజీల పేరుతో 115 కేజీలు తీసుకుంటూ క్వింటాళుకు రూ.400 నుంచి రూ.500 చెల్లిస్తున్నారు. మరికొంత మంది రైతులు ఆశతో తాడేపల్లి గూడెం, చెన్నై తదితర ప్రాంతాలకు తరలించి విక్రయించుకుంటున్నారు. అయినా అక్కడ రవాణా ఖర్చులు రాకపోవడంతో చేతి నుంచి మరికొంత డబ్బు చెల్లించాల్సి వస్తోంది. గొల్లపల్లెలో కొండారెడ్డి అనే రైతు తన రెండెకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను నష్టం వస్తుందని భావించి పూర్తిగా దున్నివేశాడు. ఉల్లి రైతులను ఆదుకోవాలంటే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయాలి. లేదంటే రైతులకు నష్టమే మిగులుతుందని రైతులు వాపోతున్నారు.

## ఏపీఎండీసీ ఆసుపత్రిలో వేధిస్తున్న మందుల కొరత

### - జ్వరాలకు మందులు ప్రైవేటు మెడికల్‌ను ఆశ్రయించాల్సిందే

### - నెలకు రూ.17లక్షలు నిధులు అందుతున్నా మందుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు - దండుకుంటున్న కాంట్రాక్టర్లు

**ఓబులవారిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



మంగంపేట ఏపీఎండీసీ ఆసుపత్రి

మంగంపేట పంచాయతీలోనూ ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకు ఏపీఎండీసీ సంస్థ లక్షలాది రూపాయలు వెచ్చించి ఏపీఎండీసీ ఆసుపత్రిని ఎన్నో ఆశలతో నిర్మించింది. ఈ నేపథ్యంలో నెలకు ఆసుపత్రి మెయింటెనెన్స్, మందుల ఖర్చుకు రూ.17లక్షలు నెలకు నిధులు మంజూరు చేసి ఖర్చు చేయాలని సంస్థ ఎంతో దృఢ సంకల్పంతో ఈ అవకాశాన్ని కల్పించింది. అయితే ఇక్కడ జ్వరాలు వచ్చినా ఎటువంటి చిన్నపాటి జబ్బులు చేసినా మందుల కొరత వేధిస్తోందని ఇక్కడ తెల్ల మాత్రలు తప్ప జబ్బుకు సరిపడా నాణ్యమైన మందులు పంపిణీ చేయడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలు వచ్చినా ఈ ఆరోగ్య కేంద్రంలో ఆ జబ్బులకు సరిపడ మందులు లేకపోవడంతో వైద్యులు రైల్వేకోడూరు ప్రైవేటు మెడికల్ షాపులకు చీటీలు రాయించి ఇస్తున్నారని అక్కడ 2వేల నుంచి రూ.4వేలు వెచ్చించి మందులు కొనుగోలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నామని సంబంధిత జ్వరపీడితులు జబ్బు చేసిన వారు ఆరోపిస్తున్నారు. ఎంత ఖర్చు చేస్తున్నా ఎందుకు నాణ్యమైన మందులు ఇవ్వడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అన్నీ వెరసి మందులకు ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బందికి మొత్తం కలిపితే 5 నుంచి రూ.6లక్షలు ఖర్చు రావచ్చని మిగిలిన డబ్బులు ఏమైపోతున్నాయంటూ కొంత మంది విశ్లేషకులు అంచనా వేస్తూ విమర్శించక తప్పడం లేదు. లక్షలాది రూపాయలు ప్రజల ఆరోగ్యం కోసం ఏపీఎండీసీ సంస్థ మంజూరు చేస్తుంటే వీటిని పర్యవేక్షించాల్సి న నిర్వాహకులు, కాంట్రాక్టర్లు నిధులు దండుకుంటున్నారని మంగంపేట పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ మందుల కొరత తీవ్రంగా ఉందని ఏపీఎండీసీ కార్యాలయంలోనూ మంగంపేట పంచాయతీలోనూ ఎక్కడ చూసినా జనం గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏపీఎండీసీ అధికారులు కమీషన్ల పర్వం మానుకొని ఆసుపత్రులను పర్యవేక్షించి ఎక్కడ లోపాలున్నాయో అరికట్టి ప్రజల సొమ్మును స్వాహా చేసే వారిపై చర్యలు చేపట్టాలంటున్నారు. ఏది ఏమైనా ప్రజలకు కేటాయించిన నిధులను ప్రజా ఆరోగ్యం కోసం మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన మందులు జబ్బుకు సరిపడా మందులను పంపిణీ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సి న అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి ముఖ్యమంత్రి ఆశయం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



జాబ్‌మేళా కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 26 ప్రభాతవార్త**

నిరుద్యోగులకు ఉపాది కల్పించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఛైర్మన్ కొందూరు అజయ్‌రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ముఖ్య ఉద్దేశ్యంగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ చరిత్రలో చదువుకొన్న నిరుద్యోగులు ఎవరు ఖాళీగా ఉండకూడదనే మంచి ఉద్ధేశ్యంతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. నైపుణ్యాభివృద్ధి ఛైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం కంటే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాది కల్పించే దిశగా ముందడుగులు వేస్తున్నదని, ప్రతిఒక్కరికి ఏదోక రూపంలో ఉపాది కల్పించి వారి కుటుంబ పోషణకు నాంది పలికేదిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఉపాది కల్పించేదిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణబద్ధులై పని చేస్తున్నారని అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమాన్ని, అభివృద్ధిని 2 కళ్లుగా చూసుకొంటూ నిరుద్యోగాన్ని పారదోలడంలో ముఖ్యమంత్రి కృషీవలుడని వారు కొనియాడారు. ముఖ్యంగా దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి చిత్తశుద్ధితో నిరుద్యోగులను ఆదుకొంటున్నారని అందుకు నిరుద్యోగులు కూడ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ఎంతో అభిమానంతో నిరుద్యోగులు గౌరవిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర ్పంచ్ తోట శివసాయి, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పాటు బుడుగుంటపల్లె ఉపసర ్పంచ్ యజ్ఞం చంద్రశేఖర్, సూరి, వైసిపి కార్యకర్తలతో పాటు నియోజకవ ర్గంలోని ఐదు మండలాల నిరుద్యోగులు, వెలుగు సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

### జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి



**పిలేరు/కలకడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని, హరిత విప్లవం కోసం కృషిచేసి ఊరూరా వనాలను పెంచాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖధికారి వై.రాఘవ రెడ్డి పేర్కొన్నారు. కల కల మండలం నడమిచర్ల జడ్పీ హైస్కూల్‌లో మొక్కలు నాటి, మొక్కల పెంపకానికి బుధవారం డిఈఓ శ్రీకారం చుట్టారు. జడ్పీ హైస్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయురాలు ఐ. పుష్పావతి సన్మాన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి ప్రసంగిస్తూ చెట్లు కనుమరుగు కావడంతో ప్రాణవాయువును కొనుగోలు చేసుకునే స్థాయికి (మిగతా IVవ పేజీలో)

## తప్పిపోయిన బాలుని చేరదీసిన పోలీస్‌లు



**రామాపురం.అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కడప జిల్లా సీకె దిన్నె మండలం మదరస పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పాలగిరి మహమ్మద్ అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రంలో తిరుగుతూ ఉండడంతో ఆ బాలున్ని రామాపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. బాలుని ఎస్సై జయరాములు విచారించడగా తమది రాయచోటి పట్టణం మాసాపేటకు చెందిన పాలగిరి సలీం తన తండ్రి అని పోలీస్‌లకు తెలిపారు. వెంటనే బాలు ని తండ్రి ఫోన్ నంబర్ సేకరించి ఫోన్ చేసి రామాపురం పోలీస్ స్టేషన్‌కు రమ్మని తల్లిదండ్రులకు అప్పగించినట్లు రామాపురం ఎస్ఐ జయరాములు తెలిపారు.

## రైతు సంక్షేమానికే ఇ- క్రాప్

### -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**రాయచోటి.అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రైతన్నల శ్రేయస్సే లక్ష్యంగా ఆరుగాలం శ్రమిస్తున్న రైతన్న సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇ- క్రాప్ నమోదును పగడ్బందీగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. బుదవారం ఇ-క్రాఫ్ నమోదు అంశంపై ఒక ప్రకటన జారీ చేశారు. రైతులకు సంబందించి వివిధ ప్రభుత్వ పథకాలు ఉచిత పంటల భీమా సున్నా వడ్డీ పంట రుణాలు, వ్యవసాయం మరియు అనుబంద శాఖల ఇన్‌పుట్ సబ్సిడి వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర తదితర రైతు సంబందిత సంక్షేమ కార్య క్రమాలకు ఇ-క్రాఫ్ డేటానే మూలం. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు జిల్లాలో ఇ-క్రాఫ్ నమోదు మరియు ఇకేవైసి లను పగడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో 2022 ఖరీఫ్ లో 2,67,911.02 ఎకరాలలో రైతులు పంటలు సాగు చేయగా 2లక్షల 9వందల ఎకరాలు పైగా ఇ-క్రాఫ్ నమోదు చేయడం జరిగిందని అలాగే 1లక్ష 14వేల 307 మంది రైతులకు ఇ-కేవైసి పూర్తి చేయడం జరిగిందని వ్యవసాయాధికారులు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. 2022 ఖరీఫ్ కోసం వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల ద్వారా సాగు చేసిన పంటల వివరాలు నమోదు కొరకు ఉమ్మడి హజమాయిషి నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలమేరకు సెప్టంబర్ 30 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామ వ్యవసాయాదికారి, గ్రామ ఉద్యానాధికారి, సచివాలయం అసిస్టెంట్ మరియు విఆర్‌వో లు కలసి ఉమ్మడిగా పంటలను పరిశీలించి రైతులు సాగు చేసిన అన్ని రకాల పంటలను నమోదు చేయడం జరిగిందన్నారు. ఇ-క్రాఫ్ నమోదులో వాస్తవ సాగుదారిని వివరాలు అనగా పట్టాదారు, ఎంజాయర్, కౌలుదారు వివరాలను నమోదు చేయడమయినది. అన్ని పరిశీలించి సర్వర్‌కు అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. సాగుదారుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించబడతాయన్నారు. రైతుల శ్రేయస్సు లక్ష్యంగా విత్తన పంపిణీ నుంచి ఉత్పత్తులు కొనుగోలు వరకు రైతుకు కావలసిన సహకారం అందించేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతన్నలకు ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. రైతన్నలందరూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత..

### నవంబర్ 1 నుండి ప్లాస్టిక్ వాడకం నిషేదంకు చర్యలు అమలు : ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి



**కడప, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి పి.ధర్మాచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలోని తన ఛాంబర్లో సంబందిత అధికారులతో కలిసి.. ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులతో.. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై పలు సూచనలు చేస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. ప్లాస్టిక్ వాడకం నిషేధ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠినతరం చేయడం జరుగుతోందని ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రతీఒక్కరూ తూచా తప్పక పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విది విధానాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

### పర్యావరణ సాంకేతిక, అటవీ సంరక్షణ

రాష్ట్ర ప్రభుత్వం.. ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం అమలుపై ఇప్పటికే ఆదేశాలు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి నవంబర్ 1వ తేదీ నుండి నిబంధనలు కఠినతరం చేయనున్నారన్నారు. అందులో భాగంగా.. జి.ఓ. ఎం.ఎస్. నెం : 65, ఎన్విరా న్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ (సెక్షన్-1) ప్రకారం ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల ఉత్పత్తి కానీ, ప్రింట్ చేయడం గానీ, వినియోగించడం గానీ, ప్రదర్శించడం గానీ, ఎగుమతులు, దిగుమతులు చేయడం గానీ చేస్తే అలాంటి వారికి పర్యావరణ పరిరక్షణ చట్టం -1986 ప్రకారం శిక్షార్హులు అని తెలియజేశారు. జీవో నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్లాస్టిక్ ఫ్లెక్సీల చదరపు అడుగుకు రూ.100 ల చొప్పున జరిమానా, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పరిధిలోని.. జిల్లా అధికారులైన.. జెడ్పి సీఈవో, డిపివో, డీఎల్ పివోలు, ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీలు.. వారి పరిధిలో ఇన్ఫోర్స్ మెంట్ బాధ్యతలు నిర్వహిస్తారన్నారు. అంతేకాకుండా రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ, పన్నుల శాఖల అధికారులు కూడా ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను నిషేదించడంలో భాగస్వామ్యం వహిస్తారన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

### ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం - ఎమ్మెల్యే డా॥ సుధా

వార్త IVవ పేజీలో

## అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శన

### - ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు

వార్త IVవ పేజీలో



## గడప గడపతో ప్రజాసమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గడప గడప కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజాసమస్యలు అక్కడిక్కడే పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డు శాస్త్రీవీధి, నెహ్రూబజార్ సచివాలయ పరిధిలోని కమ్మవీధి సర్కిల్ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను ప్రజలు విన్నవించగా పరిష్కారానికి అక్కడిక్కడే చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నామన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను మంజూరు చేశారన్నారు. వార్డుల్లో ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు, మురుకునీటి కాలువలు, విద్యుత్ మరమ్మత్తులు వెంటనే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీళ, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు పెరవలి రాజేష్, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, పాల్ చంద్రశేఖర్, నాయకులు రఫి, ఎస్‌ఎ.కరీముల్లా, ఇర్ఫాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రూరల్ మండలం పోతబోలు గ్రామ పంచాయితీలో చెరువుకట్టపై నిర్మిస్తున్న పోతక్క పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు రూ.50 వేలు విరాళం అందజేశారు. బుధవారం ఆలయ నిర్మాణ పనులు పరిశీలించి అక్కడే కొలువుదీరిన అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మళ్లీ పదవి చేపడుతారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, ఆదాంసాబ్, చలపతి నాయుడు, సుధాకర్, నరసింహులు, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకొన్న స్థానికులు

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



పట్టణంలోని హమాలీ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకొన్నారు. నకిలీ ఇంటి పట్టాలతో నిర్మాణ పనులు చేపడితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం అక్రమ నిర్మాణ పనులపై రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణ పనులు ఆపివేశారు. శివారు ప్రాంతాల్లో ఇటీవల అక్రమ నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చెత్తపై పన్నువేసిన మొదటి ముఖ్యమంత్రి జగన్

### టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త



చెత్తపైన పన్నువేసిన మొదటి ముఖ్య మంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచి పోతారని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ మండిపడ్డారు. బుధవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏరాష్ట్రంలోనూ చెత్తపైన పన్నువేసిన సిఎంలు లేరన్నారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన దిశచట్టం ఏమైందని ప్రశ్నించారు. నిందితులను 21రోజుల్లో శిక్ష వేస్తామని చెప్పినా ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. విద్యుత్‌కోతలు, ఆర్టీసి, విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

### జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శేషగిరిబాబు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



విద్యార్థుల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతని రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ శేషగిరిబాబు అన్నారు. మదనపల్లె పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట సచివాలయ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన ఆయన బాలికలకు పంపిణీ చేసే నాఫ్‌కిన్స్, ఐరెన్ ఫోలిక్‌యాసిడ్ ఆత్రల రిజిష్టర్‌లను పరిశీలించారు. డాక్టర్ పద్మావతిచే దంతాల స్క్రీనింగ్, రూట్‌కెనాల్ వంటి చికిత్సలు అవసరమైన విద్యార్థులకు చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రిఫి, బాగ్యరాజ్, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యక్రమాల నియంత్రణకు కృషి చేయాలి : సిఐ

మదనపల్లెక్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



ఆసాంఘీక కార్యక్రమాలను నియంత్రించేందుకు మహిళా పోలీసులు నడుం బిగించాలని రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ అన్నారు. బుధవారం రెండో పట్టణ స్టేషన్‌లో మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ మహిళా పోలీసులు నేరాల నియంత్రణలో సింహాభాగం అన్నారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు చాలనాలు వేయడం జరిగిందన్నారు. ఇక గృహహింస కేసులకు సంబంధించి బాధితులకు న్యాయం చేసే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళలు మొబైల్‌ఫోన్‌లలో దిశాయాప్‌ను విధిగా డౌన్‌లోడు చేయించి దాని ప్రాముఖ్యతను వివరించి అవగాహన పెంచి చైతన్యం తీసుకురావాలన్నారు. పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటా నేరాల నియంత్రణకు తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐతో పాటు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి : సిపిఐ



బీడుబారిన భూములను పరిశీలిస్తున్న సీపీఐ రూరల్ కార్యదర్శి.

బద్వేలు రూరల్, అక్టోబరు 26 ప్రభాతవార్త :

సాగు రైతులను ఆదుకోవాలని, అధిక పెట్టుబడి పెట్టలేక గిట్టుబాటు ధర లేక బీడుగా మారిన పొలాలు, రైతుల కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని సీపీఐ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ అన్నారు. ఈ సందర్భంగా శంకరాపురం, శ్రీనివాసపురం, శివారామ నగర్ రైతులను సమీక్షించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎకరాకు రూ.30 వేలు నుండి 35 వేల రూపాయలు వరకు ఖర్చు వస్తుందని, ఒక బస్తా పాస్పేట్ కొనాలంటే 1700 రూపాయలు అవుతుందని, కూలీ రేట్లు పెరిగాయని, పంట ఎకరాకు 25 బస్తాలు కూడా రావడం కష్టతరంగా మారిందని, ఇటువంటి తరుణంలో రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, బీడువారిన భూములను ప్రభుత్వాలు పరిశీలించి రైతు భరోసా పథకం క్రింద వారికి మేలు చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, రామిరెడ్డి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమారిని మృతిపై తండ్రికి అనుమానం

రామసముద్రం, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రామసముద్రం మండలం కాప్పల్లె పంచాయితీ పోతు రాజుపల్లెకు చెందిన దినేష్‌కుమార్ మృతి చెందిన విషయం తెలి సిందే. బాలుడు మదనపల్లె- పుంగ నూరు ప్రధాన రహదారిలోని జవహర్ నవోదయలో 8వ తరగతి పూర్తి చేసుకొని 9వ తరగతి కోసం మైగ్రేషన్‌తో బీహార్‌రాష్ట్ర సంస్థిపూర్ జిల్లాకు వెళ్లిన మండల వాసి హఠాత్తుగా మృతి చెందాడు. గతనెల 16న దినేష్ తనతో 10గంటలకు ఫోన్‌చేసి మాట్లాడాడని అదేరోజు మధ్యాహ్నం 1.45లకు చనిపోయాడని చెప్పడం అనుమానాన్ని కలిగి స్తున్నాయని తండ్రి వాపోయాడు. దిలేష్ తలకు మూడు చోట్ల గాయాలు అయ్యాయని తమ కుమారుని చావుకు కారణం తెలియ రాలేదన్నారు. దయచేసి సంబంధిత అధికారులు తగు న్యాయం చేయాలని గంగరాజు కోరారు.

## కురబలకోటలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

### వ్యయం రూ.14కోట్లు - రికవరి రూ.8లక్షలు

### కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన అధికారుల తీరు

కురబలకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వివిధ శాఖల ద్వారా రూ.14.57కోట్లు ఖర్చు చేయగా సామాజిక తనిఖీల్లో రూ.8.27లక్షలు మాత్రమే రికవరీకి ఆదేశాలు ఇవ్వడంతో ప్రజలు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందానా అధికారుల తీరు ఉందని చర్చించుకొంటున్నారు. బుధవారం కురబల కోట ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిపి దస్తగిరిసాబ్ అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ పథకం కింద నాడు-నేడు, సచివా లయం, సిసిరోడ్లు తదితర పనుల్లో బారీ ఎత్తున అవినీతి జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్, సర్వశిక్ష అభియాన్, అటవీ, ఉపాధి హామీ పథకం కింద వివిధ పనులు చేపట్టారు. పది గ్రామాల్లో చేసిన పనులకు పొంతన లేకపోవడం, నాటిన మొక్కలు ఆనవాలు లేకపోవడంతో రికవరీకి డ్వామా పీడి మద్దిలేటి ఆదేశించారు. ఈ పనులు పలానా చోట నిర్వహించాలని వాటి గుర్తింపు కోసం గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పీడి ఆసహనం వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రుపాయలు ఈ పథకానికి మంజూరు చేస్తున్నా బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఏంటని ఉపాధి సిబ్బందిని ప్రశ్నిం చారు. మొక్కలను నాటించాలని ఆదేశించారు. పంచాయితీరాజ్ రూ.7.50 లక్షలు, ఆర్‌డబ్ల్యుఎస్ రూ.32.200, ఉపాధి హామీ పథకం కింద రూ.45,482 లు వెరసి రూ.8.27, 684లు రికవరీకి పీడి సంబంధిత శాఖలకు మెమెలను ఇచ్చారు. కార్యక్రమంలోఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వా నితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ ఎన్.సోమిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఎరసానుల్లా, డిఈఓ యోగానందరెడ్డి, ఎస్‌ఆర్‌పి కన్నారెడ్డి, ఏపిడి నందకుమార్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఏపిఓ వెంకటేష్, డిఆర్‌పిలు, గ్రామ సెక్రెటరీలు, ఏఈలు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి కెరీర్ క్యారెక్టర్ ముఖ్యం

కురబలకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థికి కెరీర్, క్యారెక్టర్ ఎంతో ముఖ్యమని దాంతో వారు ఉన్నత స్థాయిని అదిరోహిస్తారని రీసోర్స్‌పర్సన్ అసిస్టెంట్ ప్రొపెసర్ కె.ప్రసాద్ అన్నారు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో దిసెవెన్ హ్యాబిట్స్ ఆఫ్ హైలీ ఎపెక్టివ్ పీపుల్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రయోజనాలకోసం వారి అలవాట్లను జ్ఞానం, కోరిక అనేవి ముఖ్యమన్నారు. జ్ఞానం అనేది ఏమి చేయాలి, మరి ఎందు కు చేయాలని, నైపుణ్యం ఎలా చేయాలి, కోరిక, ప్రేరణ చేయాలనుకునేవి ముఖ్యమన్నారు. జీవితంలో ఏదైనా అలవాటు మార్చుకోవాలంటే మూడు లక్షణలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎదుగుదల వారి చేతుల్లోనే ఉంటుం దని దానిని సకాలంలో మలుచుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి గోడ పత్రికలు ఆవిష్కరణ

వాల్మీకిపురం,అక్టోబర్ 26 :ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి గోడ పత్రికలను పివిసి ఉపాధ్యా యులు, అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ 8, 9, 10వ తరగతి విద్యార్థులు చెకుముకి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అక్టోబర్ 28న పాఠశాల స్థాయిలో,నవంబర్ 10న మండల స్థాయిలో, డిసెంబర్ 10,11న జిల్లా స్థాయిలో, జనవరి 7,8వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఆశక్తి కల్గిన విద్యార్థులు 10 రూపాయలు ప్రవేశ రుసుం చెల్లించి పాల్గొన వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు అమరనాథ రెడ్డి, ఉపాధ్యాయులు రసూల్ బానాజీ,శేఖర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగరాజ, శంకర్, దుర్వాసుల రాయుడు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయాలుగా మారిన రహదారుల గుంతలు

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్దిగాళ్ల శ్రీనివాసులు

గాలివీడు.అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని మదనపల్లె రహదారి లో కుమ్మరపల్లె అరవీడు, ఎల్లంపల్లె సమీపంలో గత సంవత్సర కాలంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని సీపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుదవారం స్థానిక సిపిఐ నాయకులుతో కలసి రహదారి గుంతలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గాలివీడు మదనపల్లె రోడు పై నిత్యం వందల మంది వాహ నదారులు వివిధ పనులు నిమిత్తం ఈ రోడ్డు మార్గాన వెళుతుంటారని, దాదాపు సంవత్సర కాలంగా రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ఇప్పటికే అనేక మంది ప్రమాదాలు బారిన పడి ఆస్పత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్, సహాయకార్యదర్శి యాపరాళ్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

కేవి.పల్లె, అక్టోబరు 26 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివద్దే దిశగా పయనించడం ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. బుధ వారం కేవి. పల్లె మండల పరిధిలోని గర్నిమిట్ట, నార మాకుల వడ్డిపల్లెల లో నాడు-నేడు పథకంలో భాగంగా ఎంపీపీ పాఠశాలకు అదనపు తరగతి గదులకు భూమి పూజ, అనంతరం లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ, వైఎస్సార్ చేయత చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు- నేడు నిధులు కింద వగళ్ల హైస్కూల్‌కు రూ.56లక్షలు, నారమాకులపల్లెకు రూ.22లక్షలు, వగళ్ళ గ్రంథాలయానికి రూ.16లక్షలు, అనంతరం 3వ విడత కింద వైఎస్సార్ చెక్కులు పంపణీ చేశారు. నారమాకుల పల్లెల వడ్డిపల్లెలో 63మంది ఇళ్ల పట్టాలు పంపిణీ, చేశారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ గజ్జలశ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ,, వైసీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సర్పంచి రెడ్డికాంతమ్మ, ఉప సర్పంచి నౌజియాబేగం, తహశీల్దారు అజారుద్దీన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్, ఎంఈఓ రెడ్డిబాషా,మండల యువజనాయులు గజ్జల శీనురెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్లు కారపాకుల భాస్కర్‌నాయుడు, శ్రీనివాసులురెడ్డి, మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య, వైసీపీ నాయకులు రామ కొండారెడ్డి, వెంకటసిద్దులు, రఘునాధరెడ్డి, దినేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి : సర్పంచి

కలికిరి, అక్టోబరు 26ప్రభాతవార్త:



పంచాయతీలోని గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలపై ఐసీడీఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని మర్రికుంటపల్లె సర్పంచి ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. బుధవారం ఎల్లంపల్లె ఆఫ్ మర్రికుంటపల్లె యూపీ పాఠశాలలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్య క్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధి స్థానిక సర్పంచి ఎ.రెడ్డి రామ్ హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో మాతమరణాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వివాహ వయస్సు గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియక అతి చిన్న వయస్సులోనే బాలికలకు వివాహాలు జరిపించడంతో బాలికలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదు ర్కొని కుటుంబాలు విచ్చిన్నమై విడాకులు వరకు దారి తీస్తున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి బాలికల వయస్సు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు జరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాలికలను చదివించే దిశగా తెలియ జేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, బాల్యవివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజలకు విపులంగా వివరించారు. కార్యక ్రమంలో ఎంపీటీసీ చిరంజీవమ్మ, ఉపాధ్యాయులు చాముం డేశ్వరయ్య, శైలజ, కార్యదర్శి జనీఫారాణి మహిళా పోలీసు ద్రాక్షాయణి అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మ ఏఎన్‌ఎమ్ రమాదేవి, ఆశ కార్యకర్త మంజుల, తల్లులు ప్రజలు హాజరైనారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

పీలేరు, అక్టోబరు 26ప్రభాతవార్త:



పీలేరు గ్రామ పంచాయతీ అభివద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా వినతిపత్రం అందజేశారు. బుధవారం సాయంత్రం తిరుపతిలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బ:గా సర్పంచి మాట్లాడుతూ పీలేరు పట్టణం దినదినాభివ్ది చెందుతుందని పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని, రెండు ట్రాక్టర్లు కొనుగోలు, ఒక మిని జేసీబీ కొనుగోలు చేసేందుకు అనుమత ఇవ్వాలని అలాగే పీలేరు వారపుసంత అభివద్ధికి సంత గేటులో ఉన్న కాంప్లెక్సులో గదుల నిర్మాణానికి అనుమతులు నిధులు ఇచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే పీలేరు పంచాయతీ పరిధలో ఇప్పటి వరకు జరిగిన సీసీ రోడ్లు మురుగు నీటి కాలువల నిర్మాణాలకు కూడా నిధులు కేటాయించానలి మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## మృతి చెందిన అనూష కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 26ప్రభాతవార్త:



బి.కోడూరు మండలంలోని మరాఠీ పల్లె గ్రామానికి చెందిన అనుమానస్పదంగా మృతి చెందిన అనూష కుటుంబాన్ని బుధవారం బద్వేలు ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పరామర్శించారు. ఈ సందర ్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అనూష మృతి చెందడం చాలా బాధాకరమని, మృతికి కారకులైన నిందితులను ఖచ్చితంగా శిక్షించే విధంగా పోలీసు యంత్రాంగానికి కూడా తెలియజేయడం జరిగిందన్నారు. ఆడ పిల్లల విషయంలో అన్యాయం జరిగితే ఎంతటి వారినైనా జగనన్న ప్రభుత్వం శిక్షిస్తుందనా న్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆడ పిల్లల రక్షణ కొరకు దిశాచట్టం అమలు చేశారని ఆడపిల్లలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. అనూష మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## వేగవంతంగా పైపులైను పనులు : సర్పంచి

పీలేరు, అక్టోబరు 26ప్రభాతవార్త:



పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో రజకులకాలనీ నాయిబ్రాహ్మణ కాలనీ, పంచాయవతీ వర్కర్‌స కాలనీలో పేద ప్రజల తాగునీటి కోసం పైపులైను పనులు వేగవంతం చేస్తున్నట్లు సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు. ప్రజలకు ఎటు వంటి మంచినీటి సమస్య తలెత్తకుండా పైపులైను పనులను వేగవంతం చేస్తున్నామని అదేవిధంగా పంచాయతీ పరిధిలో మంచి నీటి సౌకర్యంతో పాటు డ్రైనేజీ కాలువలు పూడిక తీత, శానిటైజర్, పైపులైను మరమ్మతులతో పాటు ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఎన్నో రోజులుగా బ్లాకు ఆయిన డ్రైనేజీ కాలువను కూడా మరమ్మతులు చేయించామని ఎవరికైన పంచాయతీ పరిధిలో సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చని సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు.

## రోడ్డు డివైడర్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే: సిపిఐ



పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 26ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలో రోడ్డు డివైడర్ పనులు పత్రికా ఆర్భాటాలు తప్ప పనులు ముందుకెళ్లడంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవి కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్ళ పట్టణంలో రోడ్లు అధ్వాన్నంగా గుంతలు పడడం, అకాల వర్షాల వల్ల పూర్తిగా రోడ్లు దెబ్బతినిపోవడం జరిగిందన్నారు. పోరుమామిళ్ళ పట్టణంలో స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, అధిక సంఖ్యలో బా ్యంకుల వద్దకు వచ్చు మహిళలు, పట్టణంలోని ప్రజలు, నిత్యం ఆఫీసుకు వెళ్లే ఉద్యోగస్తులు, చిరు వ్యాపారాలు అమ్ముకునే తోపుడుబండ్ల కార్మికులు, ఆటో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు చేపట్టి రోడ్డు డివైడర్ పనులు, రోడ్ల మరమ్మత్తులు చేయించి ప్రజలు దమ్ము, దూళి వలన రోగాల భారీన పడకుండా చూడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, శాఖ కార్యదర్శి వెంకటేశ ్వర్లు, శ్రీనివాసులు, పెద్ద చెన్నయ్య, సిద్ధార్థ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా ధ్వంసం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



మదనపల్లె ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం పెద్దఎత్తున నాటు సారా నిల్వలను ధ్వంసం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరిండెంట్ మదుసూదన్, ఏఈఎస్ రాధాక్రిష్ణ, సిఐ మురళికిషోర్ ఆధ్వర్యంలో 86కేసుల్లో పట్టుబడిన 2630 లీటర్లు నాటుసారా నిల్వలను ధ్వంసం చేశారు. వీటి విలువ రూ.2.63లక్షలుగా తెలి పారు. వీటితో పాటు విలువైన వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రాణాంతక వ్యాదులల నుండి రక్షణ

మైదుకూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా నంద్యాలంపేట-2 సచివాలయం నందు డాక్టర్ తస్నీమ్ ఫాతిమా ప్రజలకు వైద్య సేవలంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రజల అనారోగ్య పరిస్థితిని తరుచుగా పరిశీలించడం ద్వారా జబ్బు తీవ్రతను గురించి చిన్న సమస్యలలైన ప్రాథమిక వైద్యం అందించి, స్పెషలిస్టు వైద్యం అవసరమైతే రెఫర్ చేయడం జరుగుతుందని ఈ విధంగా ప్రజల ఆరోగ్యంపై సమగ్ర అవగాహన తద్వార చక్కటి అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ, బాలింత మహిళల ఆరోగ్య భద్రత సంరక్షణ స్త్రీ వ్యాధి నిపుణులకు సంబంధించిన సమస్యలకు మెరుగైన వైద్యసేవలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ వెంకటరమణ, సూపర్‌వైజర్ జనార్ధనరావు, ఎంఎల్‌హెచ్‌పి యోఇ, ఎఎన్ఎం ప్రశాంతి, ఆశాలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి- డా॥ సన్నీస్ రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



ఈ నెల 28వ తారీఖున శుక్రవారం బద్వేలు పట్టణంలోని నిర్వాణ హాస్పిటల్‌కు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ నుండి కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డా॥ ఎ.సన్నీస్ రెడ్డి, చీఫ్ కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్, డయాబెటాలజిస్ట్ డా॥ నిషితారెడ్డి రావడం జరుగుతుందని, బద్వేలు ప్రాంత ప్రజలు అవసరమైన వారు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాణ హాస్పిటల్ డా॥ ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో డా॥ సన్నీష్ రెడ్డి, షుగర్ వైద్య నిపుణులు డా॥ నిషితారెడ్డిలు మాట్లాడుతూ అన్ని రకాల మూత్రపిండాల సమస్యలు, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, కిడ్నీ ఫెయిల్యూర్ సమస్య, తరచూ మూత్ర విసర్జన, కాళ్లు వాపు, కంటి చుట్టూ వాపు, నీరసం, త్వరగా అలసిపోవడం, ఒళ్లు నొప్పులు, రక్త హీనత, ఆకలి మందగించుటతో పలు లక్షణాలు కలిగిన వారి కోసం నిర్వాణ హాస్పిటల్‌లో బద్వేలు ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

నందలూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు రౌఫ్‌బాషా వారి ఆధ్వర్యంలో నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సృజన పర్యవేక్షణలో సహాయ కంటి కంటి వైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు చేయడం జరిగింది. దాదాపు 200 మంది పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 7 మంది దృష్టి లోపం ఉన్న పిల్లలకు కంటి అద్దాల కొరకు రాయడం జరిగిందని డాక్టర్ సృజన తెలిపారు. పిల్లలందరూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని ముఖ్యంగా ఆకు కూరలైన మునగాకు, కొన్నగంటి ఆకు, బొప్పాయ పండ్లు లాంటివి తరచూ తినడం వల్ల పిల్లల్లో దృష్టి లోపాలను నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నారాయణ, ఎంపిహెచ్ఎ లక్ష్మయ్య, అంజనమ్మ, ఆశాలు, అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనిల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం

రాజంపేట అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త



జగనన్న కాలనిలో పరిశీలిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పి.రమేష్‌నాయుడు తదితరులు

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనిల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడులు ధ్వజమెత్తారు. బుధవారం బ్రాహ్మణపల్లెలోని జగనన్న లేఅవుట్‌ను వారు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి ఇవ్వని విధంగా 20 లక్షల ఇళ్లు రాష్ట్రానికి మంజూరు చేస్తే 25 శాతం కూడ పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు. నీరు, రోడ్లు, విద్యుత్తు సౌకర్యాలు నేటికి పూర్తి కాలేదన్నారు. పేదలు ఇళ్లు నిర్మించుకొంటున్నా సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులపాలవుతున్నారని ధ్వజమెత్తారు. దీనికి కారణం జగన్ సర్కార్ హౌసింగ్‌కు కేటాయించిన నిధులను దారి మళ్లించడమేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు జికె నాగరాజు, లక్ష్మీనారాయణచౌదరి, మల్లికార్జున, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరం మూసివేత

### వలసలో ప్రజలు

బద్వేలు రూరల్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



శిథిలావస్థకు చేరిన ప్రార్థనా మందిరం.

మండల పరిధిలోని కొంగలవీడు పంచాయతీ ఉప్పత్తివారిపల్లె ఎస్సీ కాలనీ నందు గత వైభవం నేడు అద్వాన్నంగా మారింది. స్థానికులు అందించిన వివరాల మేరకు 15 సంవత్సరాల క్రితం ఇక్కడ అనేక ప్రార్థనలు జరిగేవని, అంతే కాకుండా దాదాపు 20 కుటుంబాలకు పైగా జీవనోపాధి సాగించేవారని, అయితే కాలక్రమేనా పట్టణాలకు చాలా వరకు వలస వెళ్ళి ప్రస్తుతం నాలుగైదు కుటుంబాలు మాత్రమే ఉన్నారని, అయితే ఇక్కడ వైద్య సేవలు కనీసం 2 కిలోమీటర్లు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్నదని, పెద్ద ఆసుపత్రికి వెళ్లాలంటే కనీసం 8 నుండి 12 కిలోమీటర్లు వెళ్ళవలసి ఉంటుందని, ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉండడంతో ఇక్కడ ఉన్న 20 కుటుంబాలు వలసల పర్వంగా పట్టణాలకు వెళ్ళిపోయినట్లు సమాచారం. ఇక్కడ ఉన్న ప్రార్థన మందిరం గతంలో ప్రతి ఆదివారం పండుగ వాతావరణం కన్పించేదని, పాస్టర్లు కూడా ఇక్కడికి వచ్చి టెంటు వేసి ప్రజలకు దేవుని మహిమలపై అవగాహన, మంచి కార్యక్రమాలను విన్పించేవారని, అయితే కాలక్రమేనా వీరు కూడా రావడం మానేశారని, అందుకే ఈ ప్రార్థన మందిరం శిథిలావస్థకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. ఒక నెల రేషన్ వస్తే మరొక నెల ఆమడ దూరం వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇంటి వద్దకే రేషన్ పథకం క్రింద ఒక నెల వస్తున్నాయి, మరో నెల ఉప్పత్తివారిపల్లె వద్దకు వెళ్ళి తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, ఇలా ఉంటే ఇక్కడ ఉన్న ఈ నాలుగు కుటుంబాలు కూడా ఊరు ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇప్పటికైనా ఇక్కడ ఉన్నవారికి ఉపాధి గానీ లేదా భూమి గానీ ఇస్తే జీవనోపాధికి అవకాశం ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. సదరు అధికారులు తమ గోడును పట్టించుకొని మాకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లేత్ మిషన్ షరీఫ్‌ను పరామర్శించిన తెదేపా నాయకులు

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 26ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మాజీ ఎంపిటిసి సభ్యులు లేత్ మిషన్ షరీఫ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో బుధవారం ఉదయం ఆయన ఇంటి దగ్గరకి బద్వేలు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ సాధనకారి రంతు, మండల పార్టీ అధ్యక్షులు నగిరి భైరవ ప్రసాద్, శ్రీశైలం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు సీతా వెంకటసుబ్బయ్య, పోరుమామిళ్ళ టౌన్ తెదేపా ప్రెసిడెంట్ మస్తాన్, నాయకులు బ్రహ్మయ్య, మేడిశెట్టి వెంకటేశ ్వర్లు తదితరులు వెళ్లి పరామర్శించారు.

## ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆశయ సాధన నెరవేర్చండి

### – మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

**తంబళ్లపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నిరుపేదకు వైద్యం అందాలనే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆకాంక్షను ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది నెరవేర్చాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి కోరారు. బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ పావని ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది సకాలంలో హాజరై నిరుపేద రోగులకు వైద్యం అందించడానికి సహకరించాలన్నారు. ఆసుపత్రిలో మహిళల సంరక్షణ కోసం ఎమ్మెల్యే సుమారు రూ.3కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి పనుల వేగవంతానికి కృషి చేస్తున్నట్లు అభినందించారు. కింది స్థాయి సిబ్బంది పనితీరుపై డాక్టర్లు నిఘా పెంచాలని ముఖ్యంగా రాత్రి పూట సేవలం దించడమే ప్రధానమన్నారు. తంబళ్లపల్లెలో స్థిర నివాసం ఏర్పరచుకున్న డాక్టర్ల ను అభినందిస్తూ అందరికీ మీరే స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే అభివృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ పావని ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి పనులను సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, డా.ఆశా లత, సిబ్బంది గ్లోరీ, రాధా, ఆసుపత్రి కమిటీ మెంబర్లు మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీ ఎంపికలకు హాజరుకండి

**తంబళ్లపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ఎంపికలు ఈనెల 28న తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో జరుగుతా య ని హెడ్మాస్టర్ ఆంజనేయులు, ఎంఈవో త్యాగరాజు, హైస్కూలు కమిటీ ఛైర్మన్ సురేంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన అండర్-14, 17 బాల బాలికలకు కబడ్డీ, వాలీబాల్, టెన్నీకాయిట్ క్రీడా పోటీ ఎంపికలు హైస్కూల్లో జరుగుతాయన్నారు. ఈ పోటీలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు సంబంధిత క్రీడా ఎంపిక అధికారుల అధ్వర్యంలో జరుగు తా యన్నారు. క్రీడా ఎంపికలకు ఆరు మండలాల పిజి కల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యా యులు, క్రీడల్లో పాల్గొనే బాల బాలికలు తప్పక హాజరుకావాలని తెలిపారు. ఈ క్రీడా ఎంపికల్లో ఎంపికైన బాల బాలికలను జిల్లాస్థాయి ఎంపిక పోటీలకు పంపుతామని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## హార్సిలీహిల్స్‌లో పొగమంచులో కనువిందు చేస్తున్న పర్యాటకులు

**బి.కొత్తకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



హార్స్లీహిల్స్ లో శీతాకాలం రావడం తో పొగమంచు పర్యాటకులను కనువిందు చేస్తోంది. ఆంధ్ర ఊటీగా పేరొందిన హార్స్లీహిల్స్‌లో వేసవికాలంలోనే చల్లటి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక శీతాకాలం గడ్డ కట్టే చలి ఉంటుంది. రోజూ ఉదయం 10 గంటల వరకు హిల్స్‌లోని కొండల దారులు మంచుతో నిండిపోతాయి. తెల్లవారుజామున జల్లుతో కూడుకున్న మంచు కురుస్తుండడంతో చలి వాతావరణం ఉన్న పొగ మంచు చూడడానికి అందంగా ఉండడంతో పర్యాటకులు ఉదయం మంచులో వాకింగ్ చేస్తూ ఆనందిస్తుంటారు. ఈ మంచు నవంబర్ నుంచి జనవరి నెల వరకు విపరీతంగా ఉంటుంది. కొండపై గాలిబండ మీద పొగ మంచును చూసి మేగాలు భూమిని తాకాయా అని మురిసిపోతున్నారు. కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూలు జిల్లా పర్యాటకులతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రా లకు చెందిన పర్యాటకులు హార్స్లీహిల్స్ వస్తుంటారు.

## 5-15 ఏళ్ల పిల్లలు ఆధార్ అప్‌డేట్ చేసుకోండి

**పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



పాఠశాలలో చదివే విద్యార్థులు తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ స్పెషల్‌డ్రైవ్ మండల కేంద్రమైన పీటీఎం లోని స్థానిక ఆదర్శ పాఠశాలలో క్యాంపు ను బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో మాట్లా డుతూ పాఠశాలల విద్యార్థులు 5 ఏళ్ల నుండి 15 ఏళ్ల వయస్సు నిండిన పాఠ శాల విద్యార్థులు తమ సమీపంలో ఉన్న సచివాలయాల్లోకి వెళ్లి అక్కడే ప్రతి ఒక్కరూ ఆధార్‌తో బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ నారాయణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివ కుమారి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎ.చంద్రకళ, ఉపాధ్యాయు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) ఉమ్మడి కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా జ్యూరీ సభ్యుల ద్వారా ఎంపిక చేయబడ్డ ఆదర్శంతమైన 12 మంది ఉపాధ్యాయులను జిల్లా ఐడియల్ టీచర్ అవార్డుకు ఎంపిక చేశారు. వీరు అవార్డు కోసం ఎటు వంటి దరఖాస్తు చేసుకోరు. జ్యూరీ సభ్యులే క్షుణ్ణంగా విచారించి ఎంపిక చేస్తారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఐడియల్ టీచర్ అవార్డు గ్రహీతలకు, ముఖ్య అతిథులుగా హాజరైన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ఎం. రహ్మ తుల్లా, శ్రీ వెంకటేశ్వర యూని వర్శిటీ విశ్రాంత ప్రొఫెసర్ సత్తార్ సాహిర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. అవార్డు గ్రహీతలు. మౌలానా ముఫ్తీ సయ్యద్ నయీం అహ్మద్ బాఖవి, సయ్యద్ అలీ అక్బర్, ఎ.అక్బర్‌బాషా, బేపారి ఫకృద్దీన్, హెచ్.నుస్రత్ బాను, సయ్యద్ సబీహా బేగం, మహబూబ్ చాంద్, షకీరా బేగం, డా.షేక్ అహ్మద్ కబీర్, షేక్ తాజు న్నీసా, రియాజ్‌ఖాన్, షేక్ ఖమ్రుద్దీన్. అవార్డు గ్రహీతలు ఇంకా అత్యు త్తమంగా పని చేయాలని వారి బాధ్యత మరింత పెరిగిందని వక్తలు తెలిపారు. జూనియర్ కాలేజీలు, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెమెంటోలను, బహుమతులను అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు ఐటా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.అబ్దుల్ రజాల్, జాతీయ కార్యదర్శి ఎస్.సాకీర్ హుసేన్, జిల్లా అధ్యక్షుడు ఎస్.నజీర్ బాషా, కార్యదర్శి ఎస్.అబ్బాస్ అలీ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

## 30న విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొహ్మద్ ప్రవక్త జీవిత విశేషాల గురించి వ్యాసర రచన పోటీలను నిర్వహించిన సందర్భంగా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పాల్గొన్న విద్యార్థులకు ఈనెల 30వ తేదీన ఆదివారం ఉదయం బహుమతులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ సొసైటీ కార్యదర్శి డా.ముక్తార్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా వ్యాసరచన పోటీలకు అనూహ్య స్పందన లభించిందని, దాదాపు 1220 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొనడం హర్షణీయమన్నారు. సీనియర్ విజేతలకు రూ.10వేలు, రూ.5వేలు, రూ.3వేలు, జూనియర్ విజేతలకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు వరుసగా బహుమతులు ప్రదానం చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు అల్లాబకాస్, నయీం, సుహేల్, మౌలానా సయిద్ అహ్మద్ బాక్వి, మౌలానా అహ్మదుల్లా నిసార్, అహ్మద్ ఖాస్మీ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కడప సబ్‌జైల్ దగ్గర ఉన్న ఉస్మాన్ మస్జీద్‌లో నిర్వమిస్తున్నామన్నారు. విద్యార్థులు, ముస్లిం సోదరులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకోవాలి

### – టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, అక్టోబరు 26, ప్రభాతవార్త: ప్రభుత్వం వెంటనే ఉల్లి పంట రైతులను ఆదుకోవాలని ప్రభు త్వాన్ని తెదేపా జమ్మలమడుగు నియోజక వర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల మండలం లోని చిర్రాజుపల్లె, దండుపల్లె గ్రామాల్లో సాగు చేసి నష్టపోయిన ఉల్లి రైతులను పరామర్శించారు. అక్కడ రైతులు చెప్పిన మాటలు విని ఆవేదన చెందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. ఆ మేరకు రైతుల కోసం ఒక స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నష్టపోయిన రైతులకు అందులో నుంచి పరిహారం చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ మాటలను విస్మరించారని చెప్పారు. వెంటనే ప్రభుత్వం స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉల్లి పంట రైతులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఉల్లి రైతులను, నష్టపోయిన రైతులను ఆదుకొని ఉల్లిపాయలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరాంరెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, వరపుత్రుడు, హరి, రామ య్య, వెంకటరమణ, రమేష్, గంగాధర్, శివయ్య, సురేష్, ఆంజనేయులు, వెంకట సుబ్బయ్య, మారన్న, గంగాధర్, సుబ్బరాయుడు, కిరణ్, మహేష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సిద్ది విలాస్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మునిస్వామి నాయుడు, మహేష్‌రెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, సురేష్ నాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, పవన్, అరవింద్ కుమార్, మాలిక్, జగదీష్, వల్లపు సుధాకర్, పులికొండ సుదా కర్, సుబ్బరాయుడు, శివశంకర్, చంద్ర, రాంప్రసాద్, కుమార్‌రాజా, శ్రీని వాసులు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, పెద్దసెట్ సురేష్ నాయు డు, శ్రీనివాసులు, వెంకటేష్, నాగభూషణ్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## వంతెన బాగు చేయరూ..

**జమ్మలమడుగు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గంలో (పెన్నానది) దక్షిణాన ఉన్న గండికోట, బొమ్మేపల్లె, గూడెంచెరువు, అంబవరం, పొన్నతోట, సున్నపురాళ్లపల్లె పంచా యతీ ల ప్రజలు పెన్నానది పైన ఉన్న వంతెన తెగిపోయి సంవత్సరాల గడుస్తున్నా సమస్యను ఆర్డీవోకు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని 16 గ్రామాల ప్రజలు వాపోతున్నారు. జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి నేడు ఉదయం 7 గంటలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సమస్యలను పరిశీలించేందుకు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లుగా తెదేపా నాయకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జమ్మలమడుగు వంతెన వద్దకు తెదేపా కార్యకర్తలు, అభిమానులు, దేవగుడి అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించాలి

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ఉమ్మడి జిల్లాలో ఇంటర్ కళాశాలలు విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం కల్పించ లేదని ఆ కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకొనేలా ఆర్ఐఓ చూడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా కార్య దర్శి ఒరుగంటి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. నగరంలోని బాలాజీనగర్‌లో ఉన్న పీడీ ఎస్‌యూ కార్యాలయంలో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నగరం, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేలు, వేంపల్లె, పులి వెందుల, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాల్లో ఇంటర్ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల వారి తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీసం ల్యాబ్ సౌక ర్యం కల్పించలేదని, పరికరాలు లేకుండా ఉన్నాయని దీని వలన ఉన్నత విద్య విద్యార్థులు చదివేదానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని వాపోయారు. ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న ఆర్ఐవో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ల్యాబ్ సౌకర్యం లేని కళాశాలలపై చర్యలు తీసుకొని ఏర్పాటయ్యేటట్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు సంతోష్, బాదుల్లా, నిరంజన్, యశ్వంత్, దేవా పాల్గొన్నారు.

## సాహితీ ప్రేమికుడు కామ్రేడ్ మస్తాన్ వలీ

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



తెలుగు సాహిత్యంలోని చైతన్యవంత సాహి త్యాన్ని ప్రజలకు చేరువ చేయడం కోసం ఎన్నో సాహిత్య సమావేశాలు, మరెన్నో సామాజిక చైతన్య సభలను నిర్వహించిన సాహితీ ప్రేమికుడు మస్తాన్‌వలీ అని రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఆర్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాషా అధ్యక్షతన మస్తాన్ వలీ వర్ధంతి సభ నిర్వ హించారు. ముందుగా మస్తాన్ వలీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ అటు సమాజాన్ని, ఇటు కుటుంబాన్ని సమంగా ప్రేమించిన షేక్ మస్తాన్ వలీ స్వయంగా పరిశోధకుడు, రచయిత, సామా జిక చారిత్రక పరిశోధన పట్ల అమితాసక్తి గల వారన్నారు. 2009లో మన కడప 2010లో సీమ అందాలు అనే గ్రంథాలను వెలువరించారన్నారు. 2019 కరోనాతో మృతి చెందారన్నారు. కార్యక్రమం లో ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాసీంవలీ, నాయ కులు అన్వర్ ఖాన్, ఆరీఫ్, నూర్ అహ్మద్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, నాయకులు వెంకటేష్, రవి, మునిరెడ్డి, గోవర్ధన్‌రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ తాగునీటికి రూ.1.32 కోట్లు

**తంబళ్లపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రానికి సమీపం లోని మల్లయ్యకొండ తాగునీటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో రూ.1.32 కోట్లతో పనులు శరవేగంగా జుగుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లయ్య కొండపై 90 వేల లీటర్ల సామర్థ్యంతో రూ.45లక్షలతో వాటర్ ట్యాంక్ పూర్తయిందని వెలుగు మల్లమ్మ ఆలయం సమీపంలో అదే సామర్థ్యంతో మరొక ట్యాంక్ పనులు పూర్తి కావస్తున్నా యన్నారు. కొండ కింద అన్నదాన సత్రం వద్ద 1.50 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో ట్యాంక్ నిర్మాణంతో పాటు భక్తులకు కొండపైకి క్లోరినేషన్ నీరు పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. మండలంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మరుగు దొడ్లు నిర్మాణం, ప్రజల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటుకు రూ.10.50 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు.

## తంబళ్లపల్లె అభివృద్ధిలో ఎంపీటీసీలు కీలకం : ఎంపీపీ

**తంబళ్లపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదే శాల మేరకు తంబళ్లపల్లె మండల అభివృద్ధి కోసం ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి సూచిం చారు. బుధవారం ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన 15వ ఆర్థిక ప్రణాళికక సమీక్షలో ఎంపీపీ మాట్లాడుతూ నాకు ఒక్క పైసా ఒద్దు. మిగతా ఎంపీటీసీలు రూ.23లక్షల ఆర్థిక ప్రణాళిక నిధుల సద్వినియోగం చేయాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎంపీడీవో మాట్లా డుతూ 15వ ఆర్థిక ప్రణాళిక నిధుల్లో ఎంపీడీవో కార్యాలయ ఆధునీకరణకు రూ.10.50లక్షలు ఖర్చు చేశామని మిగిలిన రూ.23లక్షలు ఎంపీటీసీల సూచనˇతో తాగునీటి పైపులైన్లు, మురికి నీటి కాలువల నిర్మాణాలకు ఎంపీటీసీల అంగీకా రంతో ప్రతిపాదనలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మండల వైస్ ప్రెసిడెంట్లు కోటిరెడ్డి, కరీం, ఎంపీటీసీలు కవిత, బాబ జాన్, రెడ్డప్ప, సరోజమ్మ, అప్పిరెడ్డి, రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి సొమ్మును రికవరీ చేయండి : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 30 గ్రూపు ల డ్వాక్రా సంఘాల 300 మంది మహిళల సొమ్ము 31 లక్షల రూపాయలు టిడిపి మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణ కుమార్తె ఆర్పి లలిత అవినీతి చేసిందని మెప్మా శాఖ నివేదిక సమర్పించిన నేపథ్యంలో తక్షణమే ఆర్పి లలితపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటూ, న్యాయం చేయాలంటూ వెళ్లిన మహిళలపై దాడు లకు దిగిన టిడిపి అకతాయిలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 13న టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు కుమార్తె ఆర్పి లలిత 30 నుండి 40 లక్షలు డ్వాక్రా మహిళల డబ్బును మోసం చేసిందని ఆమె ఇంటి ఎదుట ధర్నా నిర్వ హించిన సంగతి తెలిసిందే అన్నారు ఇంటి దగ్గరికి వెళ్లిన మహిళలకు లెక్కలు చూపకపోగా కుటుంబ సభ్యులు ఎదురు దాడికి దిగిన నేపథ్యంలో మహిళల ఫిర్యా దు మేరకు ఎ.ఎస్.పి ప్రేరణ కుమార్ జోక్యం చేసుకొని పూర్తి విచారణ చేయాలని మెప్మా శాఖకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అవినీతి పరురాలైన భోగా లక్ష్మీ నారాయణమ్మను సమర్థిం చడమే కాకుండా న్యాయం చేయాలని వచ్చిన మహిళ లపై న్యాయం చేయకపోగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి అకతాయిలతో దాడులు చేయించిన వారిని సమర్థిస్తూ టిడిపి రాష్ట్ర నాయకులు నారా లోకేష్ పరామర్శించడాన్ని ఆయన తప్పు పట్టారు. దీనివల్ల సమాజానికి ఎలాంటి సంకేతాలిస్తున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ పి లలిత చేసిన అవినీతికి మిగిలిన ఆర్పీలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలో 29 వేల మంది పొదుపు సంఘాల మహిళల సొమ్మును భద్రంగా పర్యవేక్షిస్తున్న ఆర్పీలపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. మహిళలపై దాడులకు నిరసనగా గురువారం శాంతియుత మైన ర్యాలీ చేపడుతున్నట్లు వివరించారు సమావేశంలో కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధరరెడ్డి , పిట్టా బాలాజి, వైసిపి నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, బిఎస్ ఆర్, ఎద్దుల రాయపరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**కడప క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీ సులు, విద్యార్థులకు 'మారుతున్న కాలం లో పోలీసు పాత్ర' అనే అంశంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఈ పోటీలు జరిపారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉన్న పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విద్యార్థులు, జిల్లాలోని పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. 27న గురువారం కూడా పోటీలు జరుగుతాయి. కార్యక్రమంలో ఆర్ఐ జార్జీ, ఆర్ఎస్సై పోతురాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల రథసారధి ముఖ్యమంత్రి జగన్

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ప్రభుత్వ సంక్షేమ పథకాల రథ సారధి, పేద ప్రజల పాలిట ఆపన్న హస్తం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలతో కలిసి లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాన్‌బాషా ఇచ్చిన విందు కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాద యాత్రలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని కొని యాడారు. రాయచోటి నుంచి లక్కి రెడ్డిపల్లె మీదుగా వేంపల్లె, చాగలమర్రి వరకు వేస్తున్న నేషనల్ హైవే రోడ్డుతో లక్కిరెడ్డిపల్లె మండలానికి మహర్థశ వచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీలు శంకర్ నాయుడు, వైఎస్ఆర్‌టీఏఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబ్‌జాన్ పాల్గొన్నారు.

## వైసీపీ పరిపాలనలో అన్నీ అక్రమాలు, దందాలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త**



వైసీపీ పరిపాలనలో అన్నీ అక్ర మాలు, దందాలు, కబ్జాలు తప్ప సరైన పరిపాలన లేదని రాయచోటి నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అప్ప గుండయ్య గారిపల్లెలో గ్రామంలో పర్య టించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పలకరిస్తూ త్వరలో మంచి సుపరిపాలన వస్తుందని ఎవరూ భయపడవద్దన్నారు. అరాచక పరిపా లనలో ప్రజలు విసుగెత్తిపోయారని తొందరలో మంచి పరిపాలన వస్తుందన్నారు. ప్రతి వ్యక్తికి పార్టీ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు భూకబ్జాలు చేయడం, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం వైసీపీ పాలనలో నడుస్తోందన్నారు. కార్యక్రమంలో కాలాడ నాగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవిరెడ్డి పాల్గొన్నారు.

## కేంద్రం మెడలు వంచైనా కడప ఉక్కు సాధిద్దాం : డీవైఎఫ్ఐ

**జమ్మలమడుగు, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



కడప జిల్లాలో ఉక్కు సాధన కోసం యువత సమరశీల పోరాటాలలో భాగ స్వామ్యం కావాలని కేంద్రం మెడలు వంచై నా కడప ఉక్కును సాధిద్దామని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న తెలి పారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జమ్మలమడుగు నుంచి కడప వరకు ఉక్కు స్కూటరు జాత నిర్వహించడం జరిగింది. జమ్మలమడుగులో మూడు రోడ్ల నందు రాష్ట్ర కార్యదర్శి రామన్న, మాజీ డీవైఎఫ్ఐ నాయకులు శివ నారాయణ జెండా ఊపి జాతాను ప్రారంభించారు. తదనంతరం పాత బస్టాండు వరకు వచ్చి గాంధీ విగ్రహం వద్ద డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ కడప ఉక్కు విభజన హామీలు అమలు కోసం నవంబరు 3, 4 చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వ హించామన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లా డుతూ కడప ఉక్కు కోసం రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మా పోరా టంలో భాగ స్వామ్యం కావాలని ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపు నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, సీఐటీయూ పట్టణ నాయకులు విజయ్, డీవై ఎఫ్ఐ జాతా సభ్యులు ఇమాం, లోకేంద్ర, రాఘవ, శ్యామ్, సతీష్ పాల్గొన్నారు.

## టీఆర్ఎల్ ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగు

**తంబళ్లపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో ప్రపంచ బ్యాంకు సౌజన్యంతో (టార్ఎల్) టీచింగ్ రైట్ లెవెల్ కార్యక్రమంతో మారుమూల పాఠశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరగవుతాయని ఎంఈవో త్యాగరాజు సూచించారు. బుధవారం ఎమ్మార్సీ లో 2వ విడత ఉపాధ్యాయులకు టీఆర్ఎల్ కార్యక్రమంపై శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పాఠశాల ల్లోని 3, 4, 5 తరగతుల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు, మెళకు వలు అవపోసన పట్టించి వంద శాతం విద్యార్థులు అక్షరాస్యత సాధించడం ఖాయమన్నారు. ఉపాధ్యాయులకు ట్రైనర్లు సత్యనారాయణ, సుధాకర్, యస మల్ల, సీఆర్పీ సుధాకర్‌లు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో మండలంలోని టీఆర్ఎల్ శిక్షణ పొందే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : టిడిపి

**మైదుకూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ఉల్లి పంట సాగు చేసిన రైతులు వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయారని ఉల్లికి కనీసం మద్దతు ధర ప్రకటించి రైతులని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లా డుతూ మైదుకూరు నియోజకవర్గంలోని కృష్ణాపురం.తిమ్మాయపల్లె. గొల్లపల్లి గ్రామాలలో ఉల్లి పంట సాగు చేసిన రైతులు వర్షాలతో తీవ్రంగా నష్టపోయి పం టను పొలాల్లోనే వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పం దించి ఉల్లి కనీసం మద్దతు ధర 4000 కొనుగోలు చేయాలని కోరారు.

## 16వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ రేవతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ఏమైనా సమస్యల పై ఆరాతీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అర్హత ఉండి ఏ ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూరకపోతే తమ దృష్టికి తేవా లని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, టౌన్ బ్యాంకు అధ్యక్షులు వెల్లాల కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్, వైసీపీ కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష, షేక్ కమల్ భాష, సత్యం, భావన సహకార సంఘం చైర్మన్ రమణయ్య, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి, హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, రాష్ట్ర కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, వైసీపీ నాయకులు ఆచారి కాలనీ శివారెడ్డి, రాయపరెడ్డి కో ఆప్షన్ మెంబర్ మల్లికార్జున ప్రసాద్, గోటూరు వెంకటేష్, సచివాలయ సిబ్బంది వార్డ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పంట నమోదు రీసర్వే సక్రమంగా చేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



పంట నమోదు, రీ సర్వే సక్రమంగా చేయాలని వ్యవసాయ అధికారులు తెలి పారు. బుధవారం ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని మండలాలు అయిన ప్రొద్దు టూరు, జమ్మలమడుగు, మైలవరం పెద్ద ముడియం మండలాలలో వివిఏలు చేసిన పంట నమోదు పై ప్రొద్దుటూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ కమీషనర్ సురేశ్ రెడ్డి ఆదేశాలు మేరకు మరొకసారి పరిశీలించారు. ప్రొద్దుటూరు మండలంలోని చెన్నమ రాజు పల్లి, కామనూరు గ్రామాలలో, జమ్మలమడుగు లోని దేవగుడి గ్రామంలో పంట నమోదు చేసిన సర్వే నెంబర్లులను తనిఖీ చేశారు. వివిఏలు పంటనమోదు తప్పుగా చేసినా, పంట వేయకుండా వేసినట్లు పంట నమోదు చేసినట్టైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట నమోదు తప్పుగా చేసినది, ఏదైన పొరపాటున పంట రకం కాని, నీటిపారుదలలో, కానీ తప్పుగా నమోదు అయినట్లు అయితే వివిఏకి తిరిగి పంపి సరి చేయాలని సూచించారు. కలెక్టరు, జేసి, ఆర్డీవో, జేడిఎ, తహసీల్దార్, ఏఓలు తనిఖీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. తనిఖీ కొరకు కమిషనర్ ఏఓ కార్యాలయానికి సర్వే నెంబర్లు పంపారని, రీ సర్వే చేయాలని ఆ లిస్ట్ ను రైతు భరోసా కేంద్రాలలో అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శివశంకర్ రెడ్డి, వివిఏ, సర్వేయర్ పాల్గొన్నారు.

## 7వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 26, ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మికుల ఏడవ జాతీ య మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయుసి అనుబంధ ఆంధ్రప్రదేశ్ భవ న నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ప్రొద్దుటూరు ఏరియా సమితి ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో రాజమండ్రిలో నవంబర్ 26న జరుగనున్న భవన నిర్మాణ కార్మికుల ఏడవ జాతీయ మహాసభల కరపత్రాలను పిఎన్ఆర్ ఫంక్షన్ హాలు నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ జాతీయ మహాసభ లను భవన నిర్మాణ కార్మికులు కార్మిక రంగం అభిమానులు ప్రతి ఒక్కరూ కలిసి రాజమండ్రికి వచ్చి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి క్లెయిమ్ వెంటనే విడుదల చేయాలని, ఈ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాడినప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా సంక్షేమ బోర్డునిర్వీరం చేసిందని, జీవో 17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకోవడం జరి గిందని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభు త్వం మొత్తం 1996 చట్టాన్ని గౌరవించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను ఏకం చేసి ప్రభుత్వం మెడలు వంచి సంక్షేమ బోర్డు కాపాడుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధ సంస్థ)ప్రొద్దుటూరు ఏరియా సమితి ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న సహాయ కార్యదర్శి కే సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## మొబైల్ ఆధారు క్యాంపు సేవలు సద్వినియోగం చేసుకోండి : ఎంపిడీవో

**చాపాడు అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నవరం. చియ్యపాడు. వెదురురూ. ఆధార్ సేవా కేంద్రాల సచివాలయ పరిధిలో మొబైల్ ఆధార్ క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ నాయుడు తెలిపారు. 26 27 తేదీలలో మడూరు .అన్నవరం గ్రామాలలో. 28 .29. 31 తేదీలలో పల్లవోలు. చాపాడు చియ్యపాడు. గ్రామాలలో. ఒకటి. రెండవ తేదీలలో. వెదురురూ. ఎన్ ఒబాయపల్లి గ్రామాలలో మొబైల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ సెంటర్ లయందు ఆధార్ కు సంబంధించి ఎటువంటి సేవలైన పొందవచ్చు అన్నారు.

## ఝూన్సీ స్వయం సహాయక సంఘాల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

**ప్రొద్దుటూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధి లోని 38వ వార్డులోని చెత్తకొట్టాలకి సంబంధించి ఝాన్సి స్వయం సహాయక మహిళ సంఘాల సమాఖ్య నూతన కమిటీ బుధవారం ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా సమాఖ్య 14వ సర్వసభ్య సమా వేశము నిర్వహించారు. ఈ సమాఖ్యలో 33 పొదుపు మహిళా సంఘాలలో మొత్తం 330 సభ్యులు ఉన్నారని 40 లక్షల 30 వేల 051 రూపాయల కార్పస్ ఫండ్ లావా దేవీలు జరుగుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలిగా సి కృష్ణవేణి కార్యదర్శిగా కే రమాదేవి కోశాధికారిగా పి నాగేశ్వరిలను ఎన్నుకున్నారు సమావేశంలో వార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ మెప్మా టిఇ కేజియా జాస్లీన్ సిఓ రామాంజనేయులు, వార్డుకు సంబంధించిన ఆర్పీలు టి రాజేశ్వరి ఎస్ సుజాత లు పాల్గొన్నారు.

## 31 నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

**కడప వైవీయూ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థుల అకడమిక్ సెషన్లు ఈ నెల 31వ తేదీ సోమవారం నుండి ప్రారంభమవుతాయని యూనివర్శిటీ రిజి స్టర్ ప్రొఫెసర్ ఈసీ. సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.కాబట్టి అకడమిక్ టైమింగ్స్ ప్రకారం 31వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు క్రమం తప్ప కుండా తరగతులకు హాజరు కావాలని సిబ్బంది అందరికీ తెలియ జేశారు.

# ఉచిత విద్యుత్తు ఎత్తి వేసేందుకే స్మార్ట్ మీటర్లు

– మూడు రాజధానులు ఒక భూటకం– వికేంద్రీకరణ ఒక నాటకం
– పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి

కడప ఏడురోడ్లు, అక్టోబరు 26, ప్రభాతవార్త:



వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడానికి, విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టడానికి వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని వైకాపా ప్రభుత్వం చెప్పడం పచ్చి మోసమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే కల్లు కోసం కాదు, దూడ గడ్డి కోసం అన్నట్లు జగన్ ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. ఉచిత విద్యుత్తు పథకాన్ని ఎత్తివేసి తద్వారా ఏడాదికి రూ.9వేల కోట్లు ఆర్థిక భారాన్ని తగ్గించుకొనేందుకు, కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా రూ.2500 కోట్లు అప్పు తెచ్చుకునేందుకు, మీటర్ల కొనుగోలులో కమీషన్ కొట్టేందుకు ప్రభుత్వం మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తోందని వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర నేత సత్తార్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సాదిక్ అలీ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన చిత్తశుద్ధితో పని చేస్తా!

– డిసెంబర్ కల్లా బ్రిడ్జీ పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే

జమ్మలమడుగు, అక్టోబరు 26, ప్రభాతవార్త:



జమ్మలమడుగు, ముద్దనూరు పెన్నా బ్రిడ్జీ డిసెంబరు కల్లా పూర్తి చేస్తామని 2, 3 రోజుల్లో తాత్కాలిక అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రజల పక్షాన చిత్తశుద్ధి కలిగిన పార్టీగా ఈ రోజు ప్రజల్లో ఉందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు, ముద్దనూరు పెన్నా వంతెన నిర్మాణం పనులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రెండు సార్లు వేసిన అప్రోచ్ రోడ్డు కొట్టు కోవడం బాధాకరమని ప్రకృతి వైపరీత్యం మనం ఏమీ చేయలేమన్నారు. రెండు రోజుల్లో అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. డిసెంబరు కంతా వంతెన నిర్మానం పూర్తి చేస్తామని ప్రజల రాపోకలకు ఇబ్బంది లేకుండా పునరుద్ఘాటించారు. ఈ సారి 30వేల క్యూసెక్కుల నీరు వరద ప్రవాహం పోవడానికి కూడా అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వేల్పుల శివమ్మ, పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంత్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్లు ముల్లా జాని, ఇండస్ట్రియల్ డైరెక్టర్ మార్బుల్ శీను, కోఆప్షన్ సభ్యులు గజ్జల లక్షుమయ్య, ఫయాజ్ బాషా, పాముల బ్రహ్మానందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గూడెంచెరువు నాగేశ్వర్, సంజీవ, ఉప్పలపాటి యోబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

దువ్వూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో స్పెషల్ బ్రాంచి పోలీసులు దాడులు చేసి సుమారు 80 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని రామచంద్రుడు అనే వ్యక్తి గుట్కా విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో దాడులు చేశారు.ఇతన్ని అదుపులోకి తీసుకొని దువ్వూరు పోలీసులకు అప్పగించారు.

# అభివృద్ధి అంటేనే వైసిపి ప్రభుత్వం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి అంటేనే వైసిపి ప్రభుత్వమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. రైల్వేకోడూరు మండలంలోని చియ్యవరం పంచాయతి నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చియ్యవరం విష్ణు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను తెలుసుకోనేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని, సంక్షేమ పథకాలు అందనివారికి, పెండింగ్‌లో ఉన్న పనులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని ఏర్పాట్లను చేసుకోవచ్చని ముఖ్యఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైసిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ ప్రభుత్వానికి ప్రజలు చూపిస్తున్న ఆదరణ అద్భుత ఘట్టమని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల పట్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనర్గలంగా వివరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, బుడిగి శివయ్య, సుధాకర్‌రాజు, సుబ్బరామరాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, మల్లు కృష్ణారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చెంచురెడ్డితో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడప కార్యక్రమంలో చియ్యవరం ప్రజలు పాల్గొన్న ఎమ్మెల్యే, అతిరథ మహారథులకు గజమాలలతో ఘనస్వాగతం పలికారు.

# ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రతి ఒక్కరికీ చేరాలి

– డా॥ ప్రశాంతి

కాశినాయన, అక్టోబరు 26 ప్రభాతవార్త :




మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొంటువారిపల్లె హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు ప్రజా ఆరోగ్య సమస్యలపై డా॥ ప్రశాంతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 14 రకాల దయాగ్నోస్టిక్ పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో 104 వాహనంలో ఉన్నాయని, ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్య క్రమంలో 104 వాహనం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. చిరు వ్యాధులకు మరియు బీపి, షుగర్, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, పాఠశాల విద్యార్థులకు సంబంధించిన వైద్య పరీక్షలు, పేషెంట్లకు వైద్య పరీక్షలు ఇంటి వద్దనే అందించి తగిన వైద్యం, ఆహార నియమాలు తెలియజేయాలన్నారు. గొంటువారిపల్లె గ్రామంలో నెలకు రెండు విడతలు 104 వాహనం వస్తుందని, గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలను ప్రజలు డాక్టర్లతో సంప్రదించవచ్చు ని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని డా॥ ప్రశాంతి, డా॥ కల్పన కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, పబ్లిక్ హెల్త్‌నర్స్ శారద, సచివాలయ ఏఎన్ఎం స్రవంతి, సచివాలయ అబ్జర్వర్ చంద్రశేఖర్ స్వామి, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ కుట్టి, కంప్యూటర్ ఆపరేటర్ ఆసీద్ బాష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శన

– ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు

కడప క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వినియోగించే ఆయుధాలు, దుస్తులు, పనిముట్లు, నేరదర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు తెలిపడం కోసం ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వారోత్సవాల్లో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు 21 నుంచి 31 ఏక్తా దివస్ వరకు జిల్లా పోలలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ప్రజల శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూం, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్‌స్క్వాడ్ బృందాలు, ఆయుధాల విడి భాగాల సమాచారం ఏకె.47, విల్ పిస్టల్, గ్లాక్ 17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రనేడ్, సీసీటీఎన్ఎస్ ఫోరెన్సిక్, ఆర్ఎఫ్ఎస్ఎల్ తదితర విషయాల గురించి ఏఆర్‌డీఎస్పీ రమణయ్య విద్యార్థులకు వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వీహెచ్ఎఫ్ సెట్, రోబో డ్రెస్, లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ (డీఎస్ఎండీ), టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్‌లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి కేంద్రాల పరిశీలన

దువ్వూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దువ్వూరు, చింతకుంట, చిన్న సింగనపల్లె, చల్లబసాయిపల్లె తదితర గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు జమ్మలమడుగు డీఎల్‌పీవో విజయభాస్కర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు సంపద సృష్టి కేంద్రాలు వినియోగించుకోవాలన్నారు. గ్రామంలోని చెత్తనంతా ఇక్కడికి తరలించి ఇక్కడ ఎరువులు తయారు చేసుకొని విక్రయించుకుంటే ఆదాయం వస్తుందన్నారు. మండలంలోని అన్ని సంపద సృష్టి కేంద్రాలు వినియోగంలోకి వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఈవోపీఆర్డీవో ఉపేంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఆనందరావు, సత్యనారాయణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ జబ్బుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

– డాక్టర్ విజయబాబు

వీరబల్లి, అక్టోబర్ 26ప్రభాతవార్త:



మండలంలో ప్రజలకు ప్రస్తుతం వస్తున్న సీజనల్ జబ్బుల పట్ల జాగ్రత్తలు పాటించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం మార్పు వలన జ్వరాలు, దగ్గు, జలుబు రావడం జరుగుతున్నదని వీటికి భయపడవలసిన అవసరం లేదన్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రజలు త్రాగునీటిని కాంచుకొని తాగాలన్నారు. ఏవైన సమస్యలుంటే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మాత్రలు, మందులు సంవృద్ధిగా ఉన్నాయన్నారు. గ్రామాలలో మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలన్నారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పేద ప్రజలకు దోమ తెరలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతున్నదని చెప్పారు. సీజనల్ జబ్బుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తప్పక పాటించడం వలన జబ్బులు రాకుండా నివారించవచ్చన్నారు.

# ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించిన ఆర్డీవో

చిన్నమండెం.అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలో నమోదు చేసిన ఈ క్రాప్ బుకింగ్‌ను బుదవారం ఆర్డీవో రంగస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా కేశాపురం గ్రామం సద్దలగుట్టపల్లెలో నమోదు చేసిన వివిధ పంటల ఈ క్రాప్ బుకింగ్‌ను సక్రమంగా నమోదు చేశారా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో బోనమల రీ సర్వే రికార్డులను సూపర్ చెప్ చేశారు. అనంతరం సిబ్బంది విధులు నిర్వహణ పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరాములు నాయక్, డిటి శ్రీధర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సీతారామస్వామి, విఆర్‌వోలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

# ఆదాయ వనరులను అన్వేషించండి

పులివెందుల రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చే వనరులపై దృష్టి సారించాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రెండో వైస్‌ఛైర్మన్ హాఫీజ్‌ల అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా అజెండాలోని అంశాలు సభ్యులకు చదివి వినిపించారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ

రాయచోటి టౌన్.అక్టోబర్ 26 ప్రభాతవార్త



భద్రకాళీ సమేత వీరభద్ర స్వామిని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ డా.రాజ్‌కమల్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అడిషనల్ ఎస్పీకి ఆలయ అర్చకులు స్వామి వారి విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ, పాలకమండలి సభ్యులు నాగభూషణం, ఆలయ ఈవో డివి. రమణా రెడ్డి తెలియజేశారు.

# నిర్దేశిత ప్రణాళికలతో పనుల పురోగతి సాధించాలి

పులివెందుల, అక్టోబరు 26, ప్రభాతవార్త :



నిర్దేశిత ప్రణాళికలతో ముఖ్యమంత్రి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పురోగతి సాధించాలని రాష్ట్ర ప్రణాళిక ముఖ్య కార్యదర్శి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ఓఎస్టీ అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నిశాఖల అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో చేపడుతున్న రింగ్‌రోడ్డు సుందరీకరణ, రాయలాపురం బ్రిడ్జి నిర్మాణం, ఉలిమెళ్ల సదస్సు సుందరీకరణ, నగరవనం అభివృద్ధి, కదిరిరోడ్డు, తదితర అభివృద్ధి పనుల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి సందీప్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్

–సీఐ సుధాకర్ రెడ్డి

రాయచోటి టౌన్.అక్టోబర్ 26 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు రాయచోటిలోని వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో ఉన్న పోలీస్ కార్యాలయం ఎదుట ఎస్ఐ నరసింహారెడ్డి, వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ కార్యాలయంలో పాల్గొన్నారు. వాహనదారులు రికార్డులు తనిఖీలు నిర్వహిస్తూ వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను మీ సేవ, ఇతర ఆన్‌లైన్ ద్వారా చలానాలను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. వాహనాలపై సుదీర్ఘ కాలంగా పెండింగ్ చలానాలను సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు.

# హై స్కూల్‌లో సోలార్ లైట్లు ఏర్పాటు అభినందనీయం

– ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటసుబ్బా రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బి.కోడూరు మండలం దంతెలపల్లె గ్రామ వాసి మరియు నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్దు రమణా రెడ్డి వారి సహకారంతో లక్ష రూపాయలు విలువ కలిగిన నాలుగు సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు జి.వెంకటసుబ్బా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో సోలార్ లైట్లను ఏర్పాటు చేయించడం పట్ల నెడ్ క్యాప్ ఎండి సిద్దు రమణారెడ్డి దాతృత్వంనకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల ఆవరణంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం వలన విద్యుత్ ఆదా అవుతుందని, విద్యార్థులు చదువుకునే సమయంలో అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ అందజేసేందుకు సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థికి గాయాలు

రామాపురం.అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని బస్సు ఎక్కుతుండగా డ్రైవర్ బస్సును కదిలించడంతో కిందపడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాదరాసి చిన్న రోజు గువ్వలచెరువు కొత్త పల్లె నుంచి పాఠశాలకు వెళ్లాలి. రోజు మాదిరిగానే బుదవారం గువ్వలచెరువు బస్టాప్ వద్ద వచ్చి ఉండగా కడప నుంచి ఏపి 04 7733 నంబర్ గల హైయర్ ఆర్డినరీ బస్సు రాగానే రాయచోటి చదువుకునే విద్యార్థులు మోడల్ స్కూల్ విద్యార్థులు బస్సు ఎక్కుతుండగా బస్సు డ్రైవర్ బస్సును కదిలించడంతో బస్సు ఎక్కుతున్న చిన్న అదుపు తప్పి కింద పడిపోయింది. దీంతో కాలి రెండు వేళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు విద్యార్థిని తల్లిదండ్రులు రామాపురం పోలీస్‌లకు పిర్యాదుచేశారు.

# ఘనంగా ఎంపిఎల్ ట్రస్ట్ వార్షికోత్సవం

రాయచోటి టౌన్.అక్టోబర్ 26

ప్రభాతవార్త



ఎంపిఎల్ ట్రస్ట్ వార్షికోత్సవం పురష్కరించుకుని మాజీ రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డి వరప్రసాద్ ఆద్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సంజీవిని మందుల షాపులో ఇంటర్న్ షిప్ చేస్తున్న మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి మనం సంస్థ పట్టణ నిరాశ్రయుల కేంద్రం, శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం, సాయిబాబా టెంపుల్, శివాలయం గుడి దగ్గర ఉన్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపిఎల్ ట్రస్ట్ వ్యవస్థాపక అద్యక్షులు రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎంపిఎల్ ట్రస్ట్ ఆద్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో షిరిడీ సాయి మహిళా కాలేజ్ విద్యార్థులు, సంజీవిని మందుల షాపు సిబ్బంది మమత,

# ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)



పరిస్థితులు చేరాయని, వర్షాలు కూడా సకాలంలో కురవక కరువు ఏర్పడుతోందని అన్నారు .ప్రతి విద్యార్థి రెండు మొక్కలు పెంచాలని, మొక్కల పెంపకం వల్ల కలిగే ఉపయోగాలపై ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ హరిత వనమే ధ్యేయంగా పెట్టుకొని మొక్కలు పెంచి వాటిని కాపాడుకుంటే అవి మనలను కాపాడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పుష్పావతి ఎక్కడ పనిచేసిన మొక్కల పెంపకం పై దృష్టిపెట్టి వాటిని కాపాడడమే ఆమె లక్ష్యమని డీఈఓ గుర్తు చేశారు. అలాగే మదనపల్లె డిప్యూటీ విద్యాశాఖ అధికారి సి. కృష్ణప్ప మాట్లాడుతూ మొక్కలు లేకుంటే ఎడారిగా మారిపోతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. అదేవిధంగా కలకడ మండల విద్యాశాఖ అధికారి ఎం.మునీంద్ర నాయక్ మాట్లాడుతూ చెట్ల ప్రాముఖ్యత వివరిస్తూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే జడ్పీ హైస్కూల్ ఎస్.శంకరయ్య, పూర్వ హెచ్ ఐ .పుష్పావతి , జిల్లాలో వివిధ ప్రాంతాల జెడ్పి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ లు ఎం.నరసింహారెడ్డి, కే.శ్రీనివాసరాజు, పార్వతమ్మ, వేణుగోపాల్ ,అల్తాఫ్, హుస్సేన్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు పుష్పావతిని సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత పుష్పావతిని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు పని చేయాలని ఉత్తమ విద్యాబోధనకు సామాజిక సేవలకు, పాఠశాలల అభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారన్నారు.

# 28న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

వేంపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త :



జనవిజ్ఞాన వేదిక, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరీముల్లా, కేశవులు తెలిపారు. వేంపల్లెలో బుధవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా చెరుకూరి శ్రీనివాసులు మాట్లాడుతూ 8, 9, 10 తరగతులు దువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. ఈ పాఠశాల స్థాయిలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులు మండల స్థాయిలో నవంబరు 8న జరిగే పోటీ పరీక్షలకు ఎంపికవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా నాయకులు గంగాధర్‌రెడ్డి, విమలాదేవి, సత్యవతి, లక్ష్మి, భవాని, విజయల్మి, లేఖిత, పవన్, లక్ష్మి, లక్ష్మికాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

నందలూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండి ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మండల ఇన్‌ఛార్జి ఎంఇఒ జయవేలు అన్నారు. బుధవారం స్థానిక నందలూరు హైస్కూల్లో మండల స్థాయి స్కూల్‌గేమ్ పోటీల ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం రౌఫ్‌బాషా అధ్యక్షత వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కృష్ణయ్య ఆధ్వర్యంల అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్ తదితర గేమ్స్‌లో విద్యార్థులకు పోటీ నిర్వహించారు. గురువారం కూడ పోటీలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథ్, గౌరి, సుష్మిత, గణేష్, సునీత, ప్రశాంత్, అఫ్రిన్, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ఎస్‌కె రెడ్డి, చక్రఫాణి, రాజశేఖర్‌రెడ్డి, సరోజనిదేవి పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ పనులను వేగవంతం చేయాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజంపేట–తిరుపతి నేషనల్ హైవేకి సంబంధించి పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ పీర్‌మున్నీ సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గ్రామ సచివాలయ సర్వేయర్లు, మండల సర్వేయర్, వీఆర్వోలతో సమావేశమై చిన్నఓరంపాడు, కొర్లకుంట, గాదెల, వై.కోట, బాలిరెడ్డిపల్లె, సంబంధించిన నేషనల్ హైవేకి వెళ్తున్న భూములకు సంబంధించి వీఆర్వోలు అధికారులతో సమావేశమై వాటి హద్దులు, పేపర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని ఆమె సూచించారు. 24 గంటల్లో యుద్ధ ప్రాతిపదికన నేషనల్ హైవే భూ సర్వేలకు సంబంధించి అన్ని వివరాలు సేకరించాలన్నారు. వాటి నివేదికలు జిల్లా కలెక్టర్, జేసీలకు నివేదికలు పంపించాలని ఆమె సూచించారు. అన్ని విధాలా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సిబ్బంది ఎక్కడికీ వెళ్లకుండా భూ సర్వేయరు పేపర్ వర్క్ ద్వారా నివేదికలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు, ఆర్ఐలు రామ్మోహన్, సదానంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం – ఎమ్మెల్యే డా॥ సుధా

బద్వేలు అర్బన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు పర్యటించారు. అనంతరం వార్డులో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఒక్కొక్క కుటుంబానికి ఏమి లబ్ధి పొందారనే విషయాన్ని గడప గడపలో ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో భాగంగా 3 సంవత్సరాలలోనే 90 శాతం పైగా హామీలు నెరవేర్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బద్వేలుకు రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేసి మున్సిపాలిటీలోని 35 వార్డులలో సీసీ రోడ్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 50 శాతం పైగా రోడ్లు పూర్తయ్యాయని, ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారన్నారు. అలాగే మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన రూ.130 కోట్లు ప్రత్యేక నిధులతో 50 శాతం పైగా సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని, అన్ని వార్డులలో సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎప్పటికీ అందుబాటులో ఉంటామని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, వార్డు ఇన్‌ఛార్జ వేముల సుబ్బరాజు, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, పుత్తా శ్రీరాములు, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య, కనిశెట్టి రమేష్ మరియు సచివాలయ సిబ్బందితో పాటు పలువురు వైసీపీ నాయకులు, మున్సిపల్ డిఈ సుమన్ రెడ్డి, ఏఈలు, విద్యుత్ శాఖ ఏఈ దేవదానం, సచివాలయం అడ్మిన్ తదితరులు పాల్గొన్నారు.